
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# తెలుగు కవిత్వంలో గూర్ఖా జీవితం

బి. హేమమాలిని
తెలుగు ఉపన్యాసకురాలు
ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర), అనంతపురము

19వ శతాబ్దం ప్రపంచవ్యాప్తంగా సాహిత్య చరిత్రను మార్చింది. ఆంగ్ల విద్యావిధానం ద్వారా, ప్రపంచ సాహిత్య అధ్యయనం ద్వారా ప్రాచీనమైన కట్టుబాట్లను తెంచుకున్న భారతీయ సాహిత్యం కూడా కొత్త ఆలోచనలను అంది పుచ్చుకుంది. వ్యవస్థ నుండి వ్యక్తికి, అగ్రవర్ణ ఆధిపత్యం నుండి బహుజనుల అస్తిత్వం వెతికేదిశగా సాహిత్యం అడుగులు వేస్తున్నది. ఆధునిక సాహిత్యంలో కవి, రచయిత స్వీకరించని వస్తువంటూలేదు. శ్రీశ్రీ అన్నట్లు "కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా" అన్నీ కవితామయమే! తీసుకున్న వస్తువు ఏదైనా పాఠకుడి మనసులో ముద్ర వేయగలిగే విధంగా చెప్తేచాలు. ఈ విధమైన ఆలోచనతో ఎంతోమంది ఆధునిక కవులు అందరికీ తెలిసిన అతి సామాన్యమైన వస్తువులను తీసుకుని అసామాన్యమైన నేర్పుతో అత్యంత సౌందర్యాత్మకంగా తీర్చి దిద్దుతున్నారు. రవీంద్రనాథ టాగూర్ కాబూలీవాలా గురించి వర్ణించినా, బాలగంగాధర తిలక్ తపాలా బంట్రోత్తును గురించి అందంగా ఆవిష్కరించినా, అందులో కవి ప్రతిభ కనిపిస్తుంది. అంటే చెప్తున్న విషయం అత్యంత సామాన్యమైనదైనా సరే. దానిని అసాధారణమైన ప్రజ్ఞతో అద్వితీయంగా చెప్పగలిగిన నేర్పుకవికుంటే చాలు.

ఆధునిక సాహిత్యం మొదలైనప్పటి నుండి ఎన్నో కొత్త బాటలు తొక్కి, కొత్త ప్రక్రియలను, రూపాలను పొందిన తెలుగు కవితలో ఇటీవలి కాలంలో ప్రక్రియా వైవిధ్యం, వస్తు వైవిధ్యం ఉన్న రచనలు వస్తున్నాయి. ఆధునిక కవి కార్మిక, శ్రామిక, పీడితజన పక్షపాతిగా అవతరించినప్పటినుండి చరిత్రలో చీకటి కోణంలో మగ్గిపోయిన వారి జీవితాలలోని కష్టసుఖాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు కవిత్వంలో వస్తున్న అసంఘటిత కార్మికుల జీవిత చిత్రణ కూడా అటువంటిదే! వారిలో గూర్ఖాలది ప్రత్యేకమైన వ్యక్తిత్వం. వీరి వృత్తిధర్మం ప్రకృతిధర్మానికి విరుద్ధమైనది. సాధారణంగా అందరూ రాత్రి పడుకుని పగలు పని చేసుకుంటారు. కానీ వీరు రాత్రి మేలుకుని పగలు నిదురిస్తారు. మన జీవితాలకు మన ఆస్తి పాస్తులకు పహరా కాస్తారు. దేశ రక్షణ చేసే సైనికుడు, రక్షక భటుడు, ఈ రోజుల్లో సాఫ్ట్వేర్ కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు – వీరంతా ప్రకృతి ధర్మానికి విరుద్ధంగా తమవృత్తి ధర్మాన్ని నిర్వహిస్తారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in


Cover Page

గూర్ఖా అనే పేరు చెప్పగానే మన కళ్లముందు సాక్షాత్కరించే రూపం – ఖాకీ యూనిఫారం వేసుకుని తలపై కత్తుల గుర్తున్న టోపీ పెట్టుకుని, చేతిలో లాఠీ పట్టుకుని మొలకు సంప్రదాయంగా వస్తున్న ఖుక్రీ అనే కత్తిని కట్టుకుని, మనమంతా ఏ చీకూ చింతా లేకుండా నిద్రపోయే సమయంలో తాను మేలుకుని, పహరా హుషార్ అంటూ అరుచుకుంటూ నిద్రను తన కనురెప్పల వాకిళ్లలోకి చేరకుండా తరిమివేసే ఒక పొట్టి రూపంమన కళ్లముందు కదులుతుంది. అతడు పొట్టివాడైనా చాలా గట్టివాడు. అలుపెరుగని శ్రామికుడు. నిత్యసైనికుడు. ఎక్కడి నుంచో వచ్చి మనలో మనిషిగా కలిసిపోయాడు. మనకేమీ కాని అత్యంత ఆప్తుడు. అపరిచితుడైన సుపరిచితుడు. రాత్రిపూట మగత నిదురలో అతని లాఠీ శబ్దం, అతని గొంతు మనకు లీలగా వినిపించ వచ్చునేమో కానీ అతనిరూపం నెలలో మొదటి వారం తప్ప కనిపించదు – ఇలా పది, ఇరవై సంవత్సరాల కిందటి వరకూ మన జీవితాలలో ఎంతో స్థానం సంపాదించుకున్న గూర్ఖా ఈ మధ్య కాలంలో కనుమరుగై పోతున్నాడు. పట్టణాలలో అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగిపోవడం, సెక్యూరిటీ ఏజెన్సీలు రావడం, గూర్ఖాలు వారి జీవితాలలో ఉన్న దారిద్ర్యం కారణంగా అక్కడక్కడా నేరాలలో పాలు పంచుకోవడం మొదలైన కారణాల వల్ల వారిపై ఉన్న నమ్మకం తగ్గిపోవడం – ఇటువంటి కారణాలవల్ల క్రమంగా గూర్ఖాలు మనకు కనిపించకుండా పోతున్నారు. ఏది ఏమైనా మన జీవితాలలో ఒకనాడు భాగమైన గూర్ఖా మన సాహిత్యంలో కూడా చోటు సంపాదించుకున్నాడు. వారిపై తెలుగులో వచ్చిన సాహిత్యాన్ని గురించి విశ్లేషించుకునే ముందు వారి నేపథ్యాన్ని గురించి కొంత తెలుసుకుందాం!

గూర్ఖా, గోర్ఖా, గోర్ఖాలీ – ఇవన్నీ పర్యాయ పదాలు. గూర్ఖా అనే పదం మూలరూపం 'గోరక్ష'.గోరక్ష>గోరఖా>గోర్ఖా >గూర్ఖా – ఇలా పరివర్తనం చెందింది. గూర్ఖా అంటే గోవులను రక్షించేవాడని అర్థం. దీనికి నిదర్శనం ఈనాటికీ వారి ప్రధాన వృత్తులలో గోవుల పెంపకం కూడా ఒకటి. థాపా, మగర్, గురుంగ్, రాయ్ మొదలైన జాతుల మిశ్రమ సంస్కృతి ఇది. గోర్ఖాలకు ఆపేరు భారత దేశానికి చెందిన యోధుడు గోరఖ్‌నాథ్ పేరుతో వచ్చిందని చరిత్ర పరిశోధకుల అభిప్రాయం. గూర్ఖాల జన్మభూమి ఈనాడు పశ్చిమ నేపాల్‌గా పిలుచుకునే ప్రాంతం. చరిత్రలో దీనికి "చౌబీసీ రాజ్య" అనిపేరు. ఇది పశ్చిమాన మార్షియాన్డీ నది నుండి తూర్పున త్రిశూలీ నది వరకు విస్తరించి ఉంది. 1559లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

లాంజంగ్ రాజ్యపు రాజైన యశోబ్రహ్మషా కుమారుడు ద్రవ్యాషా మొదటి గూర్ఖా సామ్రాజ్యాన్ని స్థాపించినట్లుగా చరిత్ర చెపుతోంది. ఇతిహాసం ప్రకారం వీరు చంద్రవంశపు రాజులు. నేటి రాజధాని నగరమైన ఖాట్మండూకు 120 కిలోమీటర్ల దూరంలో ఈ రాజ్యం విస్తరించి ఉండేది. 1559 నుండి 1768 వరకు వీరి వంశం ఆ రాజ్యాన్ని పరిపాలించింది. వీరి అధికార భాష రాజస్థానీమాండలికమైన ఖాసీ. తరువాత నేపాలీ. వీరిప్రధాన వృత్తులు వ్యవసాయం, పశువుల పెంపకం మొదలగునవి1760లో పృథ్వీ నారాయణ్ షా అనే రాజు పాలనలో అఖండ నేపాల్ సామ్రాజ్యాన్ని స్థాపన దిశగా ప్రయత్నించి సఫలమయ్యారు.

గూర్ఖాలు గొప్పవీరులు. యుద్ధంలో మడమతిప్పని యోధులు. వీరి ప్రతిభను గుర్తించిన బ్రిటీష్ వారు తమ సైన్యంలో ఒక గూర్ఖా దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 19వ శ॥ ప్రారంభం నుంచి వీరిది బ్రిటీష్ సైన్యంలో ప్రత్యేకమైన స్థానం. రెండు ప్రపంచ యుద్ధాల సమయంలో వీరి సేవలు చిరస్మరణీయమైనవి. అందుకే ఈనాడు ప్రపంచంలోని చాలా దేశాల సైన్యంలో వీరి దళం తప్పక ఉండి తీరుతుంది. "పిరికివాడిగా జీవించడం కంటే మరణించడం మేలు" అనేది వీరి సిద్ధాంతం. ఇప్పటికీ వారి వెంట వారి సంప్రదాయ ఆయుధమైన "ఖుక్రీ" అనేకత్తి ఉంటుంది. దీనికి సంబంధించి ఒక ఐతిహ్యం ప్రచారంలో ఉంది. అదేమంటే ఈ కత్తి ఒరలోనుండి బయటికి వచ్చిన తరువాత శత్రువు రక్తమైనా రుచిచూడాలి. లేకపోతే యజమాని రక్తమైనా రుచిచూపాలి. వీరి వీరత్వానికి నిదర్శనం 20000 వేలమంది సైనికుల ప్రాణత్యాగం. 2000 వేల వీర పురస్కారాలు.

ఇంతగొప్ప వీరులైన వీరి పేదరికం కూడా అంతే గొప్పది. అందుకే జీవనోపాధి కోసం వలస వెళ్లడం వారి జీవితంలో భాగమైంది. వీరి జీవితంలో ఉన్న కష్టసుఖాలను గురించి, వారి జీవిత విశేషాల గురించి మనకు తెలిసింది చాలా తక్కువ. అయితే "రవి కాంచనిచో కవి కాంచునే కదా" అని మన పూర్వీకులు చెప్పినట్లు  మన కవులు వారి జీవితంలోని కష్టాలను, కడగండ్లను, చిల్లర పైసలతో నిండిన వారి జేబుల వెనుక ఉన్న వారిగుండెలలోని ఆర్తిని తమ కవి హృదయంతో తరచి చూసి ఎంతో ఆర్ద్రతతో ఆవిష్కరించారు. తెలుగులో గూర్ఖాలపై వచ్చిన కవితలు కొన్నే! అయినప్పటికీ వారి హృదయపు లోతులను చక్కగా కొలిచి చూపాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అతడు రాత్రించరుడు. అలాగని రాక్షసుడు కాడు. నిద్రాబల పరాజితులమై మనమంతా ఓడిలో ఆదమరచి నిదురిస్తున్న సమయంలో బల, అతిబల విద్యలు తెలిసిన రామ లక్ష్మణుల వారసుల మన్నట్లుగా రాత్రంతా మన జీవితాలకు కాపలా కాస్తారు.అందుకే ఎండ్లూరి సుధాకర్ **“అతను రాత్రి సూర్యుడు”** అంటూ గూర్ఖా అనే తన కవితను ప్రారంభిస్తాడు.

“కళ్ల బొరియల్లో నిదుర చాపను మడతపెట్టి
దొంగ చీకటిని వెంటాడుతుంటాడు” –

అంటూ ఒక అందమైన భావ చిత్రాన్ని మన కళ్లముందు ఆవిష్కరిస్తాడు. అతని రూపం చూస్తే అతను అనుభవిస్తున్న పేదరికం మన గుండెలను కదిలిస్తుంది. అయినా అతనిని చూస్తే మనకు ధైర్యం కలుగుతుంది.

“తలపై కత్తుల కరచాలనం గుర్తున్న ఉన్ని టోపీ
మొలపై వేలాడే తాతలనాటి వారసత్వపు నగిషీ కత్తి
బాగా మాసిన ఖాకీ దుస్తులూ
గొప్ప గౌరవం పుట్టిస్తూ గంభీరంగా కనబడతాడు”.

అంటూ అతని రూపాన్ని మనకు పరిచయం చేస్తాడు. అతని పని ఎప్పుడూ రాత్రివేళల్లోనే! అందుకే

“కాపీరాగం ఆలపించే వేళకి
కాలినడక మొదలు పెట్టి
భూపాలరాగం సమయానికి
కావలి కచేరీ కట్టేస్తాడు”.

గూర్ఖా ఆరు ఋతువుల స్నేహితుడు. కాలం అతని చేతిలో టార్చిలైటుగా మారిపోతుంది. అతని చేతిలో ఉన్న లాఠీ ఉత్త కట్టె కాదు. అది మన మనసులలో ఉన్న భయాన్ని పోగొట్టే మంత్రదండంలాగా పని చేస్తుంది. దాని చప్పుడు మనకు నిద్రా భంగాన్ని కలిగించదు సరికదా నేనున్నాను అనే ధైర్యాన్నిస్తుంది. అందుకే అంటాడు.

“నిద్రాభంగంలోనూ కొండంత ధైర్యాన్ని
కరపత్రంలా పంచిపోతాడు.

అర్ధరాత్రి అతడు వచ్చిపోయిన
ఆనవాలుగా తాళం కప్ప సగర్వంగా తలుపు మీసాల్ని మెలేస్తుంది".

కేవలం మనకు మాత్రమే కాదు, మన ఇంటి తలుపుకు వేసిన తాళం కప్పకు కూడా అతనిని చూస్తే ఎంతో ధైర్యం. మరి ఆ ఒంటరి రాత్రిలో అతనికి ధైర్యం ఎవరు ఇస్తారు?

"భార్య తన ప్రేమనంతా
చేతి వేళ్లలోకి ఊలు సూదుల్లోకి నింపి
అల్లిపెట్టిన స్వెటర్ వెచ్చని కవచంలా" అతనికి రక్షణ నిస్తుంది.

ఈ మాటలు కుటుంబ వ్యవస్థపై మన నమ్మకానికి, తరతరాల కుటుంబ జీవన విలువలకు, భార్యాభర్తల బంధానికి అద్దం పడతాయి.

ప్రతి రాత్రీ గూర్ఖా ఒక నిర్లిప్త పరివ్రాజకునిగా, ఒక బాటసారిగా తనకళ్లముందు జరుగుతున్న ఎన్నోవిషయాలను మౌనంగా చూస్తూ సాగిపోతాడు. రాత్రి సమయాలలో రహస్య రసోద్రేకాలను, చలి రాత్రులలో దీనంగా గడిపే భిక్షగాళ్లను, ఇంటి బయటికి విసిరివేసిన ముసలి తల్లిదండ్రుల మూల్గులనూ, ఆసుపత్రిలోని దీర్ఘరోగుల పీడకలలనూ, విటులకోసం ఎదురుచూసే వేశ్యలనూ – ఇలా సమాజ నగ్న స్వరూపాన్ని తామరాకుపైన నీటిబొట్టులాగా, నీళ్లమీద నడచిన క్రీస్తులాగా చూస్తూ కన్నీళ్లమీద నడచుకుంటూ వెళ్లిపోతాడు. ఇలా మన జీవితాలలో మనకు కనిపించని ఒకఅవ్యక్త విభాగంగా మారిపోయిన అతని జీవితం గురించి, జీత భత్యాల గురించి మనకెవ్వరికీ తెలియదు.

మనకు జీతం వచ్చిన రోజునుంచీ
అతడు తన జీతం తాడు పేనుకుంటూ పోతాడు.

మనమిచ్చే ఒక రూపాయెూ లేక రెండు రూపాయలో తీసుకుని అచ్ఛా సాబ్ అంటూ వినయంగా వెళ్ళిపోతాడు. అంతేకానీ ఇంత కావాలి అంటూ నిలదీయడు. బావిలాంటి అతని జేబులో ఎక్కడో మూలగా ఉన్న చిల్లర బాధగా మూల్గుతుంది. అంటూ ఎండ్లూరి సుధాకర్ గారు తన కవితలో గూర్ఖా జీవిత వాస్తవాలను గురించి ఎంతో సహజంగా వర్ణించాడు.

కొండేపూడి నిర్మలగారి గూర్ఖా అనే కవితలో గూర్ఖా అస్తిత్వాన్ని గురించిన చర్చ కనిపిస్తుంది. ఆమె తన కవితలో అతని మనసు పొరలలో దాగి ఉన్న విషాద మేఘ సమూహాలను, ఎవరికీ కని

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

పించని అతని భావోద్వేగాలను కదిలించే ప్రయత్నం చేశారు. అతను అలుపెరుగని విక్రమార్కుడు. ప్రతి రాత్రీ సాయం సంధ్యని భుజానికెత్తుకుని చుక్కల చెట్టెక్కుతాడు. భ్రమలూ బంధుత్వాలు వదలి పెట్టి, మమకారాలు మరచి మనకు మసక లేని రాత్రులు అందించడం కోసం తాను ప్రతీరాత్రీ గౌతమ బుద్ధుడై ఇల్లువదలి బయలు దేరుతాడు. భయం అనే నిప్పులు చెరిగిన పొగలను దులిపి కలల జింకలను మన చేతికందిస్తాడు. తనకుతాను ఒక అపరిచితునిలా కనిపిస్తాడు.

"హామీల్లేని, మినహాయింపుల్లేని
నీ తల్లికి, నువు తల్లిని చేసిన పాలవెల్లికి
మొగ్గతొడిగిన జూకామల్లికి, కాళ్లకు చుట్టుకున్న నల్లపిల్లికి
దూరంగా ఏ కూడలిలో నిన్ను నీవు పారేసుకున్నావో"

అంటూ తన జీవితంలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించిన తన తల్లికి, భార్యకు, పిల్లలకు దూరంగా బంధాలను తెంచుకుని తనవికాని తీరాలలో ప్రయాణం చేస్తాడని చెప్పారు. ఇలా మన భద్రత కోసం తిరిగే తనకు అర్ధరాత్రిపూట ఆదమరచి నిదురించే ఒకచేయి కూడా అతని పనిని గుర్తించి కరచాలనమివ్వదు. స్వార్థంతో నిండిన ఈ లోకం అతని శ్రమను గుర్తించదు. అందుకే

"ఉప్పులేని మా ఉత్తుత్త కబుర్లు చూసి
నిన్నానవాలు పట్టలేని మా క్షేమ రాజ్యాలకేసి
పగటిపూట పొరపాట్నకూడా రావద్దు సుమా!
"సలాం ఆలేఖుం" చెబుతున్న నీ అపరిచిత రూపానికి
కాపలా ఎక్కువో తక్కువో అర్థం కాక తలకిందులౌతాం".

అంటూ మనుషుల స్వార్థ పరత్వాన్ని విమర్శించారు.

అమ్మంగి వేణుగోపాల్ గారు "సైనికుని తమ్ముడు" అనే తన కవితలో గూర్ఖాను సైనికుడితో పోల్చారు. అతను చీకట్ల పాములు తనను కరుస్తున్న వేళ గుండెనిండా ధైర్యం నింపుకుని, కళ్లలో రేడియం పూసుకుని ఆ వెలుగుల దారిలో తన ఇల్లు వదలి బయలుదేరుతాడు. మనకోసం అంతగా పరిశ్రమించే అతని పేరుకూడా మనకు తెలియదు. అతనొక చిరునామా లేని వ్యక్తి. మనకు తెలిసిన పేరంతా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఒక్కటే! గూర్ఖా. తనపై ఆధారపడిన తన కుటుంబాన్ని పోషించు కోవడం కోసం తనఊరి చిత్రపటాన్ని తన మనసులోనే పదిలపరచుకుని మరోఊరికి కాపలా కాయడానికి కాందిశీకుడై వస్తాడు.

నేపాలీయో, బీహారీయో
ఏ తల్లి కొడుకో ఏమి తింటాడో
ఎక్కడుంటాడో చిరునామా లేని వ్యక్తి

అంటూ అతని అస్తిత్వం కూడా ఒక ప్రశ్న చిహ్నమైందని ఆవేదన పడతారు కవి. మనకు ఎల్లప్పుడూ తోడు నీడగా ఉంటూ గజదొంగలను, దోపిడీ దారులను ఎంతో వీరోచితంగా ఎదుర్కుంటాడు. అతనింత చేసినా కూడాఎవరూ అతని శ్రమను గుర్తించరని, ఏ చెయ్యీ పైసా విదిలించదని చెబుతూ అతని అస్తిత్వమంతా “చీకటి పలకపైన రాసిన రెండు బొగ్గు అక్షరాలు”గా కనిపిస్తాయని అంటారు కవి శ్రమ దోపిడీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాడు గూర్ఖా.

“అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి” అనే కవితల సంకలనంలో లేదాళ్ల రాసిన గూర్ఖా అనే కవిత కూడా గూర్ఖా చేస్తున్న త్యాగాన్ని, వృత్తిలో అతని నిబద్ధతను, అంకిత భావాన్ని గురించి వర్ణిస్తాడు.

నిశ్శబ్దపు నిశిరాత్రి సైనికుడొకడు
వీధివీధినా విహరిస్తాడు
ఇంటింటా నమ్మకమై

అంటూ మొదలు పెట్టిన ఈ కవితలో గూర్ఖా తన వృత్తి ధర్మాన్ని ఎంత అంకిత భావంతో నిర్వర్తిస్తాడో వివరిస్తాడు.

చోరుల ప్రణాళికల్ని భగ్నం చేస్తూ
యథేచ్ఛగా తిరిగే ఊరకుక్కల నూరడి చేస్తూ
కాళరాత్రి భైరవుడు వాడు
రాత్రివేళ రక్షణ వ్యవసాయం చేస్తాడు వాడు

అని అతని దీక్షను తెలియజేస్తాడు. అంతగా తన నిద్రను దూరం చేసుకుని, తన కన్నవారికి, ఉన్నఊరికి దూరమైన అతను ఏ ప్రతిఫలం ఆశిస్తాడు? కేవలం నెల పూర్తయిన తరువాత నీవిచ్చే పదో పరకతోనే ఆనందపడతాడు. అందుకే కవి గూర్ఖాను గౌరవిస్తూ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(1), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

నిన్ను అర్థించడానికి వచ్చిన యాచకుడు కాడతడు

నిన్ను రక్షించడానికొచ్చిన దేవుడని గుర్తుంచుకో..

అంటాడు. మిగిలిన వారికంటే ఒక ఎత్తు ఎక్కువగా అతని నిస్వార్థ రూపాన్ని మనముందు ఆవిష్కరిస్తాడు.

ఇటీవలనే అనంత రచయిత్రుల వేదిక అనే అంతర్జాల సమూహంలో కుమారి కొండా శిరీష రాసిన “ఆ రాత్రి కళ్లు సైతం” అనే కవితలో గూర్ఖా జీవితం మన కళ్లకు కడుతుంది.

సూర్యునికి దుప్పటి కప్పి

చంద్రుడు ఉదయిస్తున్నాడు.

రాత్రి కళ్లకు వెన్నెల దారులు పరుస్తూ....

అంటూ మొదలు పెట్టిన కవితలో అద్భుతమైన భావ చిత్రాలు దర్శనమిస్తాయి.

నమ్మిన వారికి రక్షణకవచమై

కళ్లల్లో ఒత్తులు వెలిగించుకుని

మెలకువని మోస్తూ

ఆ వెన్నెల వాకిట్లో కూర్చున్నాడతడు

అనే వచన పాదాలలో అతను తను ఎంచుకున్న ఆవృత్తిని ఎంత తదేక దీక్షతో నిర్వహిస్తున్నాడో వర్ణించింది. అతడు రేయంతా నిద్రను భుజానికెత్తుకుంటాడు. అతనికి ఆహారం ఈసమాజమే! ఈ సమాజంలో జరుగుతున్న రకరకాల మోసాలు, దోపిడీలు, ద్రోహాలకు ప్రత్యక్ష సాక్షి అతడు. “దోమకాట్ల ను భరిస్తూ బాధల్ని పంటిబిగువు”తో పాతి పెడుతున్నాడు. చలి షామియానా కింద వణుకుతూ నిలుచు న్నాడు. తాను క్షణ క్షణం కొవ్వొత్తిలా కరిగి పోతూ మన ముఖంలో చిరునవ్వుల వెలిగిస్తాడు. ఇలా గూర్ఖాల గురించిన కవితలు రాశిలో తక్కువైనా వారి జీవిత చిత్ర పటాన్ని అనేక వర్ణాల కలగలిసిన తైల వర్ణ చిత్రంగా మనకు చూపడంలో సఫలమైనాయి.